క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మోపాల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ షాదుల్లా అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన కె. సతీష్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, సతీష్ రెడ్డి, డాక్టర్ లింబాద్రి, హరీష్ పటేల్, దేవేందర్, భూపతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి సేవలు మరువలేనివి



నిజామాబాద్ నాగారం: డా. బీఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి చేసిన సేవలు మరువలేనివని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. శుక్రవారం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం, మాత రమాబాయి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సక్కి ప్రభంజన్, నగర అధ్యక్షులు సక్కి శేఖర్, మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, ఇందూర్ సునీత,గంగవ్వ,తాటి రాజు, మద్దెల సంతోష్, మంజుల, భూలక్ష్మి, లావణ్య, ప్రశాంత్, శోభన్, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లు



నిజామాబాద్ అర్బన్: నగరంలోని కోటగల్లి పాఠశాలను శిక్షణ ఐఏఎస్‌లు శుక్రవారం సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, మమత, సవిత, నందిని, ముకుంద్, సంతోష్‌లు ఉన్నారు.

బీసీ కులగణనతో సామాజిక న్యాయం

జక్రాన్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడంతోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అక్బర్‌ఖాన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల గణనతో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగాలలో బీసీలకు అధిక ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. బీసీ కుల గణన చేసిన రాష్ట్ర ప్రభుత్వం , సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణ కేంద్రం ప్రారంభం

రుద్రూర్: పొతంగల్ మండల కేంద్రంలో సత్య మార్గం సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కో–ఆర్డినేటర్ కొత్తపల్లి రమేశ్ మాట్లాడుతూ.. మహిళలకు 40 రోజుల పాటు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనర్ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పెర్కిట్: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవి సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కుండీల్లో నిలువ ఉన్న నీటిని తొలగించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఆశా కార్యకర్తలు మమత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఆర్థిక సాయం అందిస్తానని భరోసా



బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్ : నగరంలోని కోటగల్లిలో రెండిళ్లలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. కోటగల్లిలో అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలు మధిర సుమలత ప్రసాద్, శ్రీనివాస్‌లను పరామర్శించి, ఓదార్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.25వేలు ఆర్థికసాయం చేస్తానని భరోసానిచ్చారు. ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడి బాధితులకు పునరావాసం కల్పించాలని, ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారాలు వెంటనే అందించాలని ఆదేశించారు. కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వం నుంచి వచ్చే ఇందిరమ్మ ఇళ్లు, రూ.5లక్షల ఆర్థికసాయం కూడా అందేలా చూస్తానని హామీనిచ్చారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు పల్నాటి కార్తీక్, జగన్, ఆనంద్, మఠం పవన్, మున్నా, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపగ్రహాల నమూనా ప్రదర్శన



ప్రదర్శనలో పాల్గొన్న ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు

నిజామాబాద్ అర్బన్ : నగరంలోని కంఠేశ్వర్ ఉమెన్స్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న రాకెట్లు, గ్రహాంతర ఉపగ్రహాల నమూనా ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం ముగిసింది. అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెంట్, డీఆర్‌డీవో, ఇస్రో ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నగరంలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులకు ఈకార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు రవి, సరళ మహేందర్ రెడ్డి, డీఆర్‌డీవో శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



మోహన్‌ను పరామర్శిస్తున్న భాస్కర్‌రెడ్డి

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ధోని మోహన్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మోహన్ తండ్రి మల్లయ్య గురువారం మృతి చెందగా ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు భూపతినాయక్, బాల్‌సింగ్, సంతోష్‌నాయక్, జీవన్‌నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలి



రిజిస్ట్రార్‌కు లేఖను అందజేస్తున్న నాయకులు

మోపాల్: ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా తయారు చేసిన యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు యూజీసీ ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని గవర్నర్ (ఛాన్సలర్)కు తెయూ రిజిస్ట్రార్ ద్వారా లేఖను శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి యూజీసీలో కొత్త నిబంధనలు తీసుకొచ్చారని ఆరోపించారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. యూనివర్సిటీల అభివృద్ధికి కొంతకాలంగా నిధులు విడుదల చేయడం లేదని, యూజీసీ నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్, దేవి, అక్షయ్, రాకేష్, హుస్సేన్, రోహిత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆహార కల్తీపై అంగన్‌వాడీ కేంద్రాల్లో చైతన్య సదస్సు



ఘన్‌పూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి సభ్యులు

మోపాల్ : ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆహార కల్తీ – అయోడిన్ ఉప్పు అంశంపై శుక్రవారం చైతన్య సదస్సు నిర్వహించారు. ఈమేరకు డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్, మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ ఆహార కల్తీ పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ఉప్పు, పప్పులు, తదితర అన్ని రకాల వస్తువులు ప్లాస్టిక్ సంచుల్లో విక్రయిస్తున్నారన్నారు. మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశముందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధానకార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రాజుల రామనాథం, వీఎస్ వర్మ, అంగన్‌వాడీ టీచర్‌లు శారద, రజిత, ఆయాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి గొప్పది



పూజలు చేస్తున్న విద్యారణ్య భారతి స్వామి

నందిపేట్: భారతీయ సంస్కృతి గొప్పదని, ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి అన్నారు. మండలంలోని సీహెచ్ కొండూర్ గ్రామంలో చాడేశ్వరీ దేవి ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతన ఆలయాలను నిర్మించారు. ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి, శ్రీ కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ సమక్షంలో జరిగాయి. యోగలింగేశ్వర సమేత చంద్ర గంటాదేవి ప్రసన్న, శివ పంచయతన, ఆంజనేయ స్వామి నవగ్రహ విగ్రహాలతో పాటు ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. శత చండీ యాగ కుంబాభిషేక మహోత్సవం నిర్వహించారు.

విద్యుత్ అధికారుల ‘పొలం బాట’



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈఈ రమేష్, ఏడీ నగేష్ కుమార్, ఏఈ బుజ్జిబాబు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

సుభాష్‌నగర్: నగరంలోని 33/11 కేవీ ఎస్‌హెచ్‌బీ, సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో నెలవారీ నిర్వహణ కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ ఆర్. ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

శంభుని గుడి ఫీడర్‌లో..

నగరంలోని 33/11 కేవీ పీహెచ్‌పీ పవర్ హౌజ్ సబ్ స్టేషన్ పరిధిలోగల 11 కేవీ శంభుని గుడి ఫీడర్‌లో నెలవారీ నిర్వహణ కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్–1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మికం

ఎదురుకొండ వెంకన్న ఉత్సవాలు ప్రారంభం



సిరికొండ : మండలంలోని తూంపల్లి అడవుల్లో కొలువైన ఎదురుకొండ వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ మూర్తుల విగ్రహాలను గ్రామంలోని పురవీధుల్లో శోభాయాత్ర చేసి పల్లకీలో కొండపైకి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం, బలి ప్రదానం, పుణ్య హవచనం నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి మాత ఆలయంలో..



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలోని శ్రీ సరస్వతి మాత ఆలయంలో వార్షిక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో జెండా ఆవిష్కరణ చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హోమం నిర్వహించారు. అమ్మవారిని నూతన వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

రెంజల్: మండలంలోని కిసాన్‌తండాలో శుక్రవారం భవానిమాత సహిత, గురు సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ధ్వజ స్తంభ, విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన, అన్నదానం, పూర్ణాహుతి, అగ్నిపూజ, బలి ప్రదానం, మహాకుంభస్థాపన, జలాధివాసం, గణపతి ఆరాధన ఋత్విక పూజ, హోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పూజారులతో పాటు అన్నదాత అశోక్‌ను గ్రామస్తులు సన్మానించారు.

మహాధర్నాకు తరలిన దివ్యాంగులు



మహాధర్నాకు వెళ్తున్న నాయకులు, దివ్యాంగులు

బోధన్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నేతృత్వంలో ఈ నెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా తలపెట్టారు. శుక్రవారం ఈ మహాధర్నాకు బోధన్ డివిజన్ నుంచి ఆ వేదిక నాయకులు, దివ్యాంగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అందిస్తున్న నెలసరి పింఛన్‌లో కేంద్ర ప్రభుత్వం వాటాను రూ. 300 నుంచి రూ. 5 వేలకు పెంచాలని, ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఇతర డిమాండ్ల సాధనకు మహా ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాధర్నాకు తరలిన వారిలో గంపల శంకర్, రాంపటేల్, నాగ్‌నాథ్ పటేల్, ఎల్లయ్య, సాయిలు, సాయినాథ్, జగన్ ఉన్నారు.

క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించాలి



మాట్లాడుతున్న గైనకాలజిస్ట్ జయనీ నెహ్రూ

నిజామాబాద్ రూరల్ : క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తిస్తే వ్యాధిని నయం చేయచ్చునని సీనియర్ గైనకాలజిస్టు జయనీ నెహ్రూ అన్నారు. శుక్రవారం మండలంలోని మాధవనగర్ శివారులోని ఇందూర్ క్యాన్సర్ సెంటర్‌లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాల్లోని ప్రముఖ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వచ్చిన వారు భయపడకుండా డాక్టర్‌లను సంప్రదిస్తే వ్యాధి నయం చేస్తారన్నారు. తీసుకునే ఆహారంలో సైతం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మద్యానికి బానిస కావడం, గుట్కా, తంబాకు, పాన్, జర్దా, వంటివి క్యాన్సర్ రావడానికి కారణమవుతున్నాయన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బాలసదన్ విద్యార్థులకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు కవిత రెడ్డి, జీవన్‌రావు, ప్రద్యుమ్నారెడ్డి, కార్తీక్, రోహిత్, రవింద్రనాథ్, సేరి తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

ఇందల్వాయి : హక్కులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి అన్నారు. బేటీ బచావో– బేటీ పడావో కార్యక్రమానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా బాలల సంక్షేమ శాఖ, మహిళ, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఇందల్వాయి గిరిజన బాలికల సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం బాలికలు, మహిళల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. బేటీ బచావో బేటీ పడావో లక్ష్యాలను, ఆడ పిల్లల లింగ నిష్పత్తిని పెంచడం, భ్రూణ హత్యల నివారణ, స్త్రీలకు సమాజంలో సమాన హోదా వంటి అంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు సునీత, జిల్లా అధికారి స్వప్న, కళాశాల ప్రిన్సిపల్ పద్మజ, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ భీక్‌సింగ్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రంజిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మోపాల్: విద్యార్థుల నుంచి అధిక ఫీజును వసూలు చేస్తున్న ఆర్మూర్‌లోని ఓ బీపీఈడీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బి. శివ డిమాండ్‌చేశారు. ఈమేరకు శుక్రవారం డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్‌కు ఏబీవీపీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ బీపీఈడీ మొదటి సెమిస్టర్, మూడో సెమిస్టర్ పరీక్ష రుసుము రూ.1600 ఉంటే విద్యార్థుల నుంచి కళాశాల యాజమాన్యం రూ.3500 వరకు వసూలు చేస్తుందని ఆరోపించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, నాయకులు మోహన్, అనిల్, నవీన్, సమీర్, లెనిన్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శివాలయ సుందరీకరణ పనులు ప్రారంభం



ఆలయంలో పనులు చేపడుతున్న శిల్ప కళాకారులు

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సుందరీకరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం పూర్తి రాతి కట్టడంతో ఉంది. రుద్రమ దేవి హయాంలో ఆలయాన్ని నిర్మించారు. దీంతో గ్రామాన్ని రుద్రూర్‌గా పిలుస్తారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో నాలుగు వైపులా రాతి కట్టడంతో ఎత్తైన బురుజులు ఉండేవి. కాల క్రమేణ రెండు మాత్రమే మిగిలాయి. గ్రామంలో రాతితో నిర్మించిన కోట ఉంది. పదేళ్ల క్రితం వరకు ఈ కోటలోకి వెళ్లడానికి దారి ఉండేది. పురాతన కట్టడాలను పాలకులు నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఆలయానికి ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పండుగల నేపథ్యంలో సున్నం వేయించడంతో రాతి కట్టడం రూపురేఖలు మారిపోయాయి. ఆలయానికి పూర్వ వైభవం తీసుకు రావాలని గత మూడేళ్లుగా ఆలయ కమిటీ సభ్యులు యత్నిస్తున్నారు. కామారెడ్డి జిల్లాకు చెందిన శిల్ప కళాకారులు ఆలయానికి చేరుకుని గత మూడు రోజులుగా సుందరీకరణ పనుల్లో నిమగ్నమయ్యారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	86,700	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	80,012		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 తండేల్(తెలుగు)-11.00 1.45 4.40 7.35 10.30
- స్క్రీన్-2 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.30, 7.30
- స్క్రీన్-3 పట్టుదల(తెలుగు)-11.00,1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-2 పట్టుదల(తెలుగు)-10.05,1.15, 4.25,7.35,10.45
- స్క్రీన్-3 స్కై ఫోర్స్(హిందీ)-10.15 డాకు మహారాజ(తెలుగు)-1.00, 7.20 దేవా(హిందీ)-4.05, 10.25
- స్క్రీన్ -4 దేవా(హిందీ)-10.00, 7.10 స్కై ఫోర్స్(హిందీ)-1.15, 10.25 మదగజరాజ(తెలుగు)-4.00

- లలితామహల్ తండేల్(తెలుగు)
- దేవి పట్టుదల (తెలుగు)
- నటరాజ్ బాదాస్ రవికుమార్(హిందీ)-
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)